


ఆదిలాబాద్
సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com



ఆదివారం 20 ఏప్రిల్ 2025 పేజీలు 05

★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్


# పలుకార్య క్రమాలలో పాల్గొన్న మంత్రి, ఎంపి,ఎమ్మెల్సీ,కలెక్టర్,ఎమ్మెల్యేలు




2 లో

## యాసంగి పంటల కొనుగోలులో
# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :** యాసంగి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్ సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తిచేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరిట రైతులకు ఎటువంటి కోతలు పెట్టవద్దని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసే పరిస్థితులు ఉన్నందున ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని అన్నారు. వానాకాలం పంట కొనుగోలు సజావుగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు అధికారులందరికీ మంత్రి అభినందనలు తెలిపారు.

మిగితా..2లో

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో
# పూర్తి ఏర్పాట్లు చేయాలి

**- రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.




శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్‌లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు.

( మిగితా..2లో )

## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ
# సమర్ధవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

యాసింగ్ 2024-25 వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా



నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వరిధాన్యం కొనుగోలు, సన్నబియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని, సన్నబియ్యంకు కనీస మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనంగా బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇందు కొరకు రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ.ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించేందుకు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో ఉన్న సన్న బియ్యం నిల్వలు, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలలో వాటర్ ట్యాంక్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని తెలిపారు.

( మిగితా...2లో )

## జన్నారం మండలం పై
# ఏసీబీ దృష్టి?

**- అవినీతి అధికారుల గుండెల్లో గుబులు.**

**జన్నారం, ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్ :**



జన్నారం మండలం పై అవినీతి నిరోధక శాఖ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు అధికారులు చిన్నచిన్న పనులపై కార్యాలయాలకు వచ్చిన వారి నుంచి మామూల్లు వసూలు చేస్తున్నట్లు తెలిసింది. డబ్బులు ముట్ట చెబితేనే పనులు జరుగుతున్నాయి లేకపోతే రకరకాలకారణాలుచూపిస్తూ కాలం గడుపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

( మిగితా.. 3 లో )

# రేషన్ బియ్యం పట్టివేత

**వాంకిడి ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్ :** అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం వాహనాన్ని వాంకిడి పోలీసులు శనివారం ఉదయం పట్టుకున్నారు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం కాగజ్నగర్కు చెందిన మహమ్మద్ ముజసీమ్, ఎండి



తాజ్ అనే ఇద్దరు వ్యక్తులు కాగజ్నగర్ ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి బొలేరో వాహనంలో మహారాష్ట్రకు తరలిస్తుండగా వాంకిడి మండల కేంద్రంలోని లంజన్వీర ఎక్స్ రోడ్ వద్ద పట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి బియ్యం సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి,

## ఎంపి,ఎమ్మెల్సీ, కలెక్టర్,ఎమ్మెల్యేలు

**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

ఆదిలాబాద్ జిల్లాలలో శనివారం పంచాయితి రాజ్, మహిళా శిశుసంక్షేమశాఖ, గ్రామీణాభి వృద్ధి శాఖ, గ్రామీణ నీటి సరఫరా మంత్రి సీతక్క,ఎంపి.జి.నగేష్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎమ్మెల్సీ దండె విఠల్,ఎమ్మెల్యేలు పాయల శంకర్,అనిల్ జాదవ్‌లతో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారిచే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుడిహత్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జొన్నల కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామంలో నూతన వంతెన నిర్మాణం 0/050 కి.మీ లు ఆర్ బి రోడ్డు నుండి దన్నూర్ బి గ్రామం వరకు 3 కోట్లతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ,ఇచ్చోడ జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే



ఈ సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని అన్నారు. అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజంతో తమ జీవితాన్ని కొనసాగించాలని, వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాలతో ధైర్యంగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి వివిధ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం దివ్యాంగుల కోసం వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా లోన్లు, ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని, త్వరలోనే ఆ కార్యక్రమం (బ్యాట్రి సైకిల్) ప్రారంభించనున్నట్టు తెలిపారు. దివ్యాంగులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలను వివియోగించుకోవాలని ఆన్నారు.అనంతరం అంగన్వాడి టీచర్లు ఏర్పాటు చేసిన పోషణ పక్షం కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి,డిడబ్ల్యూఓ. మిల్కా, ప్రజాప్రతినిధులు, దివ్యాంగులు, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### యాసంగి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### - రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మొదటి పేజీ తరువాయి...

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను మంత్రికి కలెక్టర్ తెలియజేశారు. నిర్ణీత సమయానికి జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇటువంటి ఇబ్బందులు లేకుండా వరి కొనుగోలును నిర్వహిస్తున్నామన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ మంచిర్యాల జిల్లా కుమార్ దీపక్, సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

## పూర్తి ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు 34 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, 48 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. మే మొదటి వారం నుండి వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ, జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే.

**కాగజ్ నగర్,కాగజ్నగర్ సూర్య మేజర్ న్యూస్:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని చిన్నగుడిపేట లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ శనివారం రూ.1,03, 500 చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.



---

### వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ

## సమర్థవంతంగా నిర్వహించాలి

### రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సంవత్ మోతిలాల్, నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్.డి.ఓ. కోమల్రెడ్డిలతో కలిసి హాజరు కాగా మంచిర్యాల జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 లక్షల 31 వేల 935 మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటులో భాగంగా ఇప్పటి వరకు 209 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభించడం జరిగిందని, ఈ నెల 17వ తేదీ వరకు వరకు 337 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సన్నబియ్యం పంపిణీలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,నల్లా కనెక్షన్‌లేని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖఉప తహసిల్దార్ స్రవంతి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

### - ప్రజా పాలన సేవా కేంద్రం సందర్శన

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్ :**

రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో



ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ఆర్డిఓ లోకేశ్వర్ రావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నుండి ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కింద అర్హులైన వారికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ పథకం కింద 50 వేల నుండి నాలుగు లక్షల వరకు పలు యూనిట్ల కింద దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అర్హులైన యువతి, యువకులువ స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు ,లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్వర్ జ్యోషి, తదితరులు పాల్గొన్నారు.

---

### గుడిహత్నూర్లో జొన్నల కొనుగోలు

## కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**ఆదిలాబాద్ (గుడిహత్నూర్),సూర్య మేజర్ న్యూస్**

వ్యవసాయ మార్కెట్ కమిటీ జొన్నల కొనుగోలు కేంద్రంను గుడిహత్నూర్లో శనివారం ప్రారంభించి మంత్రి సీతక్కమాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా జొన్నలు సాగు చేస్తారని జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధర అందించేందుకు కృషి చేస్తుందని , ఎకరానికి 8.65 క్వింటాళ్ల కొనుగోలు చేయడం జరుగుతున్నదని, ప్రభుత్వ ఆదేశాల రాగానే ఎకరానికి 14 క్వింటాళ్ల ను కొనుగోలు చేసేందుకు ఒప్పుకోవడం జరిగిందనీ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.3371 కి కొనుగోలు కేంద్రాలలో జొన్నలను కొనుగోలు చేయునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంత రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో తమ జొన్నలను విక్రయించి ఆర్థికంగా



అభివృద్ధి చెందాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. రైతులు తమ పంటను ఎండబెట్టి ఆరిన తర్వాత మార్కెట్ యార్డుకు తీసుకురావాలని, మార్కెట్ యార్డ్ కు వచ్చేటప్పుడు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, జీరాక్స్ కాపీలు తమ వెంట తీసుకురావాలని ఆన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి గేడం నగేష్, ఏమ్ ఎల్ ఏ పాయల్ శంకర్, కలెక్టర్ రాజర్షిష దండే విఠల్, డి సి సి బి చైర్మన్ భోజరెడ్డి, అదనపు కలెక్టర్ శ్యామలదేవి మార్కెటింగ్ అధికారి గజానన్, శ్రీధర్ స్వామి, సంభందిత అధికారులు ప్రజప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం మండలం పై ఏసీబీ దృష్టి?

### - అవినీతి అధికారుల గుండెల్లో గుబులు.

**మొదటి పేజీ తరువాయి...**

మండలంలో గత కొన్ని సంవత్సరాల క్రితం వీఆర్వో, ఆయా గ్రామ కార్యదర్శులను ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం విధితమే. ఈనెల 18న మంచిర్యాల జిల్లా సీసీ నస్పూర్ ఎస్సైని ఏసీబీ అధికారులు పట్టుకోవడంతో మండలంలో అవినీతికి పాల్పడుతున్న పలు శాఖల అధికారుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ఇప్పటికే ఫలానా అధికారి పనుల పరిష్కారం కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని ఏసీబీ అధికారులను కలిసినట్లు ప్రచారం జరుగుతుంది. కొందరు అధికారులు సత్తేపూస మాదిరిగా వ్యవహరిస్తూ అందినంత దండుకుంటున్నట్లు సమాచారం. అదేవిధంగా మండలంలోని పలు శాఖల అధికారులు అక్రమంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారి వద్ద నుంచి నెల నెల మామూలు పుచ్చుకొని అనధికార ఆదేశాలు ఇస్తున్నట్లు ముమ్మరంగా ప్రచారం జరుగుతుంది. రాంపూర్, తిమ్మాపూర్, పొనకల్ సమీపంలో గల గోదావరి నుంచి యదేచ్ఛగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామ అభివృద్ధి పనుల పేరుతో యదేచ్ఛగా ఇసుకని తరలిస్తుంటే సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడాన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది. కొన్ని సందర్భాల్లో పొనకల్లో ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని అటవీ అధికారులు విడిచిపెట్టిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇంత విచ్చలవిడిగా జరుగుతుందంటే అధికారుల అండదండలే కారణమని పలువురు భావిస్తున్నారు. ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలో మాత్రం ఇసుక అక్రమ రవాణా పూర్తిగా తగ్గిందని చెప్పొచ్చు. దొంగ చాటుగా ఎవరైనా రవాణా చేస్తే సమాచారాన్ని అందుకొని వారిని పట్టుకొని వారాల తరబడి రేంజ్ లో ఉంచి వేల రూపాయలు జరిమానా వసూలు చేస్తున్నారు. దీంతో అక్కడి ప్రాంత ప్రజలు ఇసుక రవాణా చేయాలంటేనే భయపడుతున్నారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న ఏసీబీ అధికారులు అతి తక్కువ సమయంలోనే మండలంలో దాడి చేసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికైనా అవినీతికి పాల్పడే అధికారుల తీరు మారుతుందో లేదో వేచి చూద్దాం.

## అకాల వర్షాలతో అన్నదాతల ఆందోళన

**మామడ ,ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :** మామడలో వర్షం. మిగిల్చిన నష్టం. అకాల వర్షం మండుటెండల నుంచి కొందరికి



ఉపశమనం. కలిగించినా చాలా మందికి కన్నీళ్లు మిగిల్చాయి. వేసవిలో కురిసిన ఈ వర్షాలతో పలు మండలాల్లో పంటలు నేలకొరిగాయి. నువ్వు,మొక్కజొన్న పంటలు నేలకొరగడంతో రైతుల బాధ వర్ణనాతీతంగా మారింది. ఎండనకా, వాననకా కష్టపడిన రైతులకు వర్షం నిండా ముంచిపోయింది. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం. అందించాలని రైతులను ఆదుకోవాలని, లేకపోతే అప్పులు కూడా తీరేలా లేవని వారు పేర్కొంటున్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక.

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం స్థానిక ఐబి ఆవరణలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శేఖర్, అసోసియేషన్ కార్యదర్శి తొగరి సుధాకర్ , హాజరయ్యారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కొత్త కిరణ్, కార్యదర్శిగా ఆది సతీష్ , కోశాధికారిగా జావిద్ హుస్సేన్, గౌరవ అధ్యక్షులు గా షాహిద్ అలీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. మెడికల్ షాప్ యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ ఎన్నికలకు జిల్లా అధ్యక్షుడు మోటారి చంద్రశేఖర్, సెక్రటరీ తొగరు సుధాకర్‌లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమాన్యులు లక్ష్మణ్, రాజేష్, కేదారి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



# పండించిన ధాన్యాన్ని దోచుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హాజీపూర్ సూర్య మేజర్ న్యూస్**

హాజీపూర్ మండలంలోని పడ్తాన్ పల్లి మరియు కర్ణమామిడి గ్రామాల్లో శనివారం బిజెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి మరియు కిసాన్ మోర్చా నాయకులు సందర్శించి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కొనుగోలు విషయం లో అధికారులు ,సెంటర్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దాని వల్ల రైతులకు అధిక భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా కొనుగోలు సమయంలో ప్రతి 40 కేజీల ధాన్యం బస్తా పై అదనంగా 1.30 కేజీలు అదనంగా కాంట పెట్టి రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రసీదు కూడా ఇవ్వడం లేదని అన్నారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 15 రోజులు దాటిన ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి



చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యంలో ఎలాంటి తాలు, తప్ప లేకున్నా తూర్పాల పేరుతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. ధాన్యం కొనుగోలు చేయడం ఆలస్యం కావడంతో అకాల వర్షాల వల్ల ఎక్కడ తమ వడ్లు తడుస్తాయో అని రైతులు ఆందోళన చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. అదే విధంగా రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించడం లేదు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కటింగ్ పేరుతో దోచుకుంటుందని అన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వెంటనే ఎలాంటి షరతులు లేకుండా కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తమ్మినీడి శ్రీనివాస్, పెద్దపల్లి పురుషోత్తం, మాధవరపు వెంకట రమణ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, బియ్యాల సతీష్ రావు, గడ్డం స్వామి రెడ్డి, బొలిశెట్టి అశ్విన్, మడిపెల్లి సత్యం, కొట్టే ప్రశాంత్, మారు వెంకట్ రెడ్డి, బొడ్డు తిరుపతి, జూపాక ధర్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ప్రధాన న్యాయమూర్తికి సన్మానం

**నిర్మల్ ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్.**

నిర్మల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్ బదిలీపై వెళ్తుండగా



అయినను నిర్మల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి మాట్లాడుతూ కరుణ కుమార్ సేవలు మహోన్నతమైనవని ఈ సందర్భంగా కొనియాడారు.పూలమాలలు శాలువాలతో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.

## ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి-కార్మిక సంఘం నాయకుడు ముంజం ఆనంద్ కుమార్.

**కాగజ్నగర్ , సూర్య మేజర్ న్యూస్ :** కాగజ్ నగర్ మండలంలోని కొత్త సార్సాల ,పాత సార్సాల గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులవద్ద శనివారం నాడు కూలీలసమస్య లు తెలుసు కుంటూ మాట్లాడుతూ. అడవి లోపలికి రెండు మూడు మైల్లు దూరం పోయి ఉపాధి కూలీలు పనిచేస్తున్నా కనీసం మంచి నీళ్ల వసతి కూడా కల్పించక పోవడం అధికారుల దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం అని.పని ప్రదేశంలో మంచినీళ్ల వసతి లేనందున పని ప్రదేశంలో ప్రభుత్వమే మంచినీళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .గత12వారాలుగా కూలి పనులు చేస్తున్న కూలి డబ్బులు రావడం లేదని కూలీలుఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. వారం వారం కూలీలకు పే స్లిప్పులు అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు భూములు లేని జాబ్ కార్డు కలిగిన కుటుంభాలందరికీ పథకాన్ని వర్తింపచేయాలని ఏడాదిలో కనీసం 20 రోజులు పనిచేయాలనే నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో టెంట్ల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. కూలీలకు గడ్డపారలు తట్ట. బుట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో కొలతల పద్ధతి రద్దుచేసి రోజు కూలి 600. ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని కోరారు. గత ఏడాదికి చేసిన పనులకు పెండింగ్లో ఉన్నటువంటి కూలిల బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల ఉపాధి కార్మికులు పాల్గొన్నారు .




## నేడు బీసీ గురుకులాల బ్యాక్ లాగ్ సెట్ పరీక్ష

### - ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా - ఆర్ సి ఓ శ్రీధర్

**సోన్, ఏప్రిల్ 19 సూర్య మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని



మహాత్మా జ్యోతిబాపూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాలల్లో 6,7,8, 9 వ తరగతుల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి ఎం జె పి బ్యాక్ లాగ్ సెట్ ప్రవేశ పరీక్ష నేడు ఉదయం 10 గంటల నుండి 12 గంటల మధ్య నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సీ ఓ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. నిర్మల్ జిల్లాలో నాలుగు కేంద్రాలు ఉన్నాయని, పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందే చేరుకోవాలని పరీక్ష ప్రారంభమైన తర్వాత ఎవరినీ పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు.

## సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలలు బలోపేతం

**భైంసా రూరల్,ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్:** భైంసా మండలంలోని చుచుంద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరించిన పలువురు దాతలను సన్మానించారు.గతంలో పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందించిన మంచిగుడి మహేష్,విద్యార్థులకు



100 పల్లెములు అందించిన జె.కె. నాగభూషణ్,మైక్ సెట్ అందించిన కే.దత్తురాం,స్టేజ్ నిర్మాణానికి సహకారం అందించిన ప్రజోత్ కుమార్,ఏ.వెంకటేష్ లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేష్,ఉపాధ్యాయులు శ్రీనివాస్,ముత్తన్న, గజ్జరాం,గంగాధర్,రజిత రాణి, గౌతమ్,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఎస్ఐ బినామీ కాదన్న దీపక్

### - కనీసం ఎస్ఐ తో నాకు ముఖ పరిచయం లేదని వెల్లడి

**నస్పూర్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:** సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఎస్సై సుగుణాకర్ పై, క్షుద్రపూజల కేసులో జరిగిన ఏసీబీ దాడి అనంతరం తెలిపిన వివరాలలో డి దీపక్ ఎస్సై కి బినామి అని,అలాగే దీపక్ ద్వారా ఎస్సై 30వేల రూపాయలు లంచం తీసుకున్నాడని అధికారులు అన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ధాన్యపు దీపక్ (ప్రభంజన్ మిత్రుడు) శనివారం నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ తన పేరును ఎస్సై బినామీగా పేర్కొనడం అబద్ధమని, తన ద్వారా ఎస్ఐ 30000 లంచం తీసుకున్నాడని ఆరోపించడం, సరికాదని తెలిపారు. ఏసీబీ అధికారులు ఏ ఆధారాలతో, తన పేరుని ఈ కేసులో పెట్టారో చెప్పాలని అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులుకు ఫిర్యాదు చేస్తానని, పూర్తిగా విచారణ చేసి తన పేరును ఈ కేసు నుండి తొలగించాలని అన్నారు.ఇదంతా ఉద్దేశపూర్వకంగానే నస్పూర్ ఎస్సైని ట్రాప్ చేసినట్లు, అనిపిస్తుందని అన్నారు. ఈ కేసులో బాధితుడుగా పేర్కొన్న ప్రభంజన్, అతని మిత్రుడు సాయి రెడ్డి పై, పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఏసీబీ అధికారులకు, రామగుండం సిపిని కోరుతున్నామని అన్నారు.

### మాల గురజాల ప్రజల మంచి నీటి

# సమస్యను పరిష్కరించాలి

### - ఓపిడిఆర్ డిమాండ్.






**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:** రక్షిత మంచినీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.. రోగాల బారిన మాల గురిజాల ప్రజలు గత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామని గ్రామ గ్రామానికి పైప్ లైన్లు వేసింది. కానీ ఇప్పటివరకు చుక్క నీరు మాల గురుజాల గ్రామపంచాయతీకి చేరలేదు, కాంట్రాక్టర్ కు మాత్రం వేల కోట్ల లబ్ధి చేకూరింది. దశాబ్దాల క్రితం వేసిన బోరుబావులనె నమ్ముకుని, త్రాగునీటిపై ఆధారపడుతున్నారు. బోరు బావుల్లో నీరు ఆ ప్రాంత భూగర్భ స్థితిపై ఆధారపడి ఉంటుంది. ఈ నీరు తాగిన మాలపూరిజాల ప్రజలు కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ మంచం ఎక్కుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి ఆసుపత్రులకు వెళ్లినా మళ్లీ,మళ్లీ అదే నీరు త్రాగాల్సి రావడంతో అవే రోగాలతో తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. రక్షిత మంచినీరు అందించాలని ఎన్ని సార్లు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వేసవికాల పరిస్థితుల దృశ్య ఆ బోరు బావి నీటిని తాగాల్సిన పరిస్థితి. ఊరిలో మరికొన్ని బోర్లు ఉన్నప్పటికీ బోగ. పెంటయ్య స్థూపం వద్ద గల బోరు బావి నీటిని తాగునీటిగా మెజార్టీ ప్రజలు ఉపయోగిస్తారు. ఇప్పుడు రోగాల బారిన పడ్డ తర్వాత నీటిని పరీక్షలకు పంపించిన అటువంటి ప్రభుత్వ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు బోరు బావి నీరు సురక్షితమా కాదా అన్నది ఎందుకు పరీక్షించలేదు? ప్రజలు రోగాల బారిన పడి నష్టపోయిన తర్వాత ఈరోజు వరంగల్ కు నీటి పరీక్షలు జరపటానికి పంపారు. ఇన్ని రోజులు ప్రజలకు రక్షిత మంచినీరు అందిస్తున్నాము లేదా అనేది అధికారులకు తెలియకపోతే ఎలా..? రోగాల బారిన పడ్డ తర్వాత అది పత్రికల ద్వారా వెలుగులోకి వచ్చి ఇప్పుడు ఐదు బృందాలను పంపాము సమస్య ఏమిటో విచారణ జరుపుతన్నాం, నిమ్స్ ఆసుపత్రి నుండి నలుగురు కిడ్నీ వైద్య నిపుణులను పిలిపిస్తున్నాం. అని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, డా,, సుధాకర్ నాయక్ అనడం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. ఈ ఊరిలో కేవలం నలుగురికి మాత్రమే కిడ్నీ సమస్య వచ్చిందని ఇది కూడా జన్యుపరమైన సమస్య అని మిగతా వారి రక్త నమోనాలు పరిశీలించిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం సంబంధిత గ్రామపంచాయతీ ప్రభుత్వ ఆర్డబ్ల్యూఎస్ అధికారుల బాధ్యతరాహిత్యమే అవుతుంది. ఇంత జరుగుతున్న స్థానిక శాసనసభ్యులు గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలు శూన్యం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదకన మినీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి రక్షిత మంచినీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో ప్రజలు చేపట్టే ఆందోళన పోరాటాలకు ప్రభుత్వము సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓ పి డియర్) హెచ్చరిస్తున్నాం అని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అంబాల మహేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.



### ఆదివాసీలు ఉన్నత చదువులు అభ్యసించి

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

### .. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

**ఆదిలాబాద్, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

మారుమూల ఆదివాసి తండాలలో గ్రామాలలో ఉంటున్న ప్రజలకు వైద్య సేవలు అందించాలని సదుద్దేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున శనివారం గాదిగూడ మండలంలోని కొలమ గ్రామం లో జిల్లా వైద్యశాఖ సహకారంతో ఉచిత మేగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ




యువతకు చదువుపై ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువు వల్లే ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందుతారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. గంజాయి సమాజంలో చీడపురుగు అని, గంజాయి పండించడం వల్ల, వాడడం వల్ల సమాజ శ్రేయస్సుకు నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. గంజాయి పండించడం వల్ల ప్రభుత్వం వల్ల వచ్చే లబ్ధిని కోల్పోతారని, డయల్ 100 యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని క్షణాల విధిలో జిల్లా పోలీసు యంత్రాంగం తమకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరిస్తుందని తెలియజేశారు. జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్, నార్నూర్ సీఐ రహీం భాష, వైద్య సిబ్బంది, గాదిగూడ ఎస్ఐ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సభను విజయవంతం చేయండి

**బేల, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని బేల మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం ప్రమోద్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం బేల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చలో వరంగల్" పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 27న బి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేస్తున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ నాయకత్వంలో వరంగల్ లో రజతోత్సవం మహాసభను విజయవంతం చేయడం కోసం పోస్టర్లను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి బేల మండలం నుండి వివిధ గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా రావడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మండలం నుండి దాదాపుగా రెండు వేల ప్రజలు వరంగల్ మహాసభకు తరలి వస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మనోహర్, గంబీర్ టాక్రె, తేజరావు మాస్కె, సతీష్ పవర్ తదితరులు పాల్గొన్నారు.

### ఐఎన్టిఎస్ఓ పరీక్షల్లో సత్తా చాటిన

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు

**మందమర్రి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ఓ పరీక్షల్లో తమ ప్రతిభను ప్రదర్శించి అనేక బహుమతులు గెలుపొందినారు. మొదటి బహుమతి కె .వర్షిని ట్యాబ్, ద్వితీయ బహుమతి వి. సాయి స్మార్ట్ వాచ్, తృతీయ బహుమతి సిహెచ్ .శ్రీమన్ అలాగే మిగిలిన119 మంది విద్యార్థులు కన్సలేషన్ బహుమతులు గెలుపొందినారు. అదేవిధంగా నాసా ప్రాజెక్టులో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన పోటీలో మూడో బహుమతి గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో అభినందించినారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్, తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్, కోఆర్డినేటర్ నాగరాజు, జయశ్రీ, డీన్ రవికుమార్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, ఐ ఎన్ టి ఎస్ ఓ ఇన్చార్జి వీణ, మరియు నాసా ఇన్చార్జి మమత విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### దివ్యాంగులకు ప్రభుత్వాలు

# అండగా ఉంటాయి

### - రాష్ట్ర మంత్రి సీతక్క

**ఆదిలాబాద్,ఏప్రిల్19,సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగులు వారి వైకల్యంతో బాధపడకుండా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా



ఉంటాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో దివ్యాంగులకు ఉపకారణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు సంక్షేమ పథకాల్లో 5 శాతం, ఇతర వాటిల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. ఇండ్లు లేని వారికి వారి పేరున ఇంటిని అందించేలా ప్రణాళికలు చేశామన్నారు. ఈ సారి ప్రభుత్వం దివ్యాంగుల కోసం రూ. 50 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగిందని, అందులో రూ. 30 కోట్లు అవసరమైన దివ్యాంగులకు ఉపకారణాలు కోనుగోలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతకు ముందు దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను వారిని ఆడిగి తెలుసుకున్నారు. బ్యాటరీ ట్రైసైకిల్‌ను అందించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, ఎంపీ గోడం నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎమ్మెల్సీ దండె విఠల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కమిటీలతో సమావేశం

**బేల, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

సంక్షేమ పథకాలు అర్హులైన పేద కుటుంబాలకు అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయని, ఈ కమిటీల ద్వారా గ్రామాల్లో పాలన పారదర్శకంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసిందని ఎంపీడీవో మహేందర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వివిధ గ్రామాల ఇందిరమ్మ కమిటీ లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మహేందర్ కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇచ్చిన అర్జీల ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి రూ. 5లక్షల వరకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని పేర్కొన్నారు.

## ఖేడేగాంలో పోషణ్ పక్వాడ

**వాంకిడి ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలోని ఖేడేగాం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ తౌఫిక్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. చిరుధాన్యాలు, ఆకు కూరలు, కూరగాయలను ప్రదర్శించి వాటి వల్ల లభించే పోషక విలువలను వివరించారు.



స్థానికంగా లభించే ఆహార పదార్థాలను ఉపయోగించి అనుబంద వంటకాల తయారిపై, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణి మొదటి రోజు నుంచి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు 1000 రోజుల ప్రాముఖ్యత, తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు వివరించారు. చిన్నారులు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్, అంగన్వాడీలు ఇందిరా, రాజ్కుమారి, వీణ, రత్నమాల, ఉమ, విజయలక్ష్మి, ఏఎన్ఎం సునీత, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ఆశయ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

### - కార్మిక, కర్షక రాజ్యాన్ని స్థాపిద్దాం.
### - ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్.




**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎంసిపిఐ(యు) పార్టీ అమరవీరుల స్తూపం వద్ద అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ నాలుగవ వర్ధంతిని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ కామ్రేడ్ మహమ్మద్ గౌస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో ఉన్నత చదువులు చదివి విద్యార్థి దశ నుండే వామపక్ష విద్యార్థి ఉద్యమాల వైపు ఆకర్షించబడి, పార్టీలో చేరి ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసి, సామాన్య కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా ఎన్నుకోబడి ఈ దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా సోషలిజం, కమ్యూనిజం రావాలని, లాల్ జెండా నీల్ జెండా ఏకం కావాలని, చీలికలు పేలికలుగా ఉన్న ఎర్రజెండాలని ఏకం కావాలని,ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరాలని కాంక్షించిన,ఎన్నో అలుపెరుగని మిలిటెంట్ పోరాటాలు చేస్తూ,ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను ఎదుర్కొంటూ, తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేసి పని చేసిన మహోన్నతమైన నాయకుడు కామ్రేడ్ మహమ్మద్ గౌస్ అని, కమ్యూనిస్టు మేధావి, సైద్ధాంతికవేత్త, పోరాటాల వెలుగు,ప్రజల మనిషి గౌస్ అని, ఆయన మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని, ఆయన స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని, యావత్తు ప్రజానికం ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకుని ఆయన ఆశయాల బాటలో పయనించాలని అపుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వాల్లమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, సతీష్, రాజశేఖర్, ఆకాష్, వేణు, సురేష్ తదితరులు పాల్గొన్నా

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ

**నిర్మల్ ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులకు ప్రారంభం నుంచి నాణ్యతమైన విద్యనందించాలని, వారికి అన్ని విషయాల పట్ల అవగాహన వచ్చే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక ఆదర్శ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని మరియు విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు.తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్యతమైన విద్యతో పాటు ప్రోత్సాహం అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపొందించాలని సూచించారు.పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నాటికలు, నృత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సింగరేణి పెంచిన ఘనత పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణదే

### - రిటైర్డ్ కార్మికుల స్పష్టీకరణ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

బొగ్గుగని రిటైర్డ్ కార్మికులకు ఫెన్షన్ నిధిని సింగరేణి యాజమాన్యం రూ,,140 కోట్లకు పెంచేలా కృషి చేసిన ఘనత పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ దేనని రిటైర్డ్ కార్మికులు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన




విలేకరుల సమావేశంలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు సబ్బని రాజనర్సు, ఎలిగేటి మల్లేష్, మార్త శంకర్లు తెలిపారు.ఎంపీ వంశీ కృష్ణ పార్లమెంట్ లో సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెరుగుదలపై అనేక పర్యాయాలు మాట్లాడి కేంద్ర ప్రభుత్వంపై ఎంపీ ఒత్తిడితెచ్చారని తెలిపారు. ఇందుకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఫెన్షన్ ఫండ్ కు గతంలో టన్ను బొగ్గుకు రూ,,10 చెల్లిస్తుండగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ లో చేసిన పోరాటంవల్ల దిగి వచ్చిన సింగరేణి యాజమాన్యం కార్మికుల భవిష్య నిధికి టన్ను బొగ్గు కు రూ,,10 నుంచి రూ,, 20కి పెంచడం జరిగిందన్నారు. మొత్తం మీద సింగరేణి యాజమాన్యం రూ,,140 కోట్లకు కార్మికుల భవిష్య నిధి కి జమ చేయడం జరిగిందన్నారు. నాడు మాజీ కేంద్ర మంత్రి దివంగత గడ్డం వెంకటస్వామి సింగరేణి కార్మికుల భవిష్య నిధి (ఫెన్షన్ ) ఏర్పాటుకు ఎంతో కృషి చేసి సింగరేణి పదవీ విరమణ కార్మికులకు ఎంతో మేలు చేశారని వారు గుర్తు చేశారు. నేడు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ సింగరేణి రిటైర్డ్ కార్మికుల పక్షాన పోరాడి ఫెన్షన్ నిధి పెరుగుదలకు కృషి చేయడం గొప్ప విషయమన్నారు.దీంతో నేడు సింగరేణి పదవి విరమణ కార్మికులు ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు రుణపడి ఉన్నారని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రూ,,500 ల నుంచి రూ,,2 వేల వరకు ఫెన్షన్ పొందుతున్న కార్మికుల ఫెన్షన్ మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ కార్మికులు ఆకుల రామచందర్, గంధం కుమారస్వామి సామల కృష్ణ, కారుపాకల సమ్మయ్య,చేతి కొమురయ్య, గూడెపు లక్ష్మయ్య లు పాల్గొన్నారు.

## పొన్కల్ లో కోనేరు పునర్నిర్మాణానికి భూమిపూజ

**మామడ, సూర్య మేజర్ న్యూస్**

మామడ మండలం పొన్కల్ గ్రామంలో గల శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలోని కోనేరు గత 19 సంవత్సరాల క్రితం పూడ్చివేశారు. కాగా అదే స్థలంలో కోనేరు పనులు శనివారం ప్రారంభించడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కోనేరు పునర్నిర్మాణంతో గ్రామానికి మంచి జరుగుతుందని మేముసైతం ఈ సత్కార్యంలో భాగస్వాములమవుతామని గ్రామస్థులు, భక్తులు ధన రూపేనా వస్తు రూపేనా తమ శక్తికొద్దీ విరాళాలు సమర్పించేందుకు ముందుకు వస్తున్నారు.

## పేదింటి ఆడబిడ్డకు అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కాసిపేట, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని గురువాపూర్ గ్రామంలో పేదింటి అమ్మాయి



పెళ్లి విషయం కాసిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి, పెళ్లి కూతురు ఇంటికి మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి హిందూ సంప్రదాయం ప్రకారం ఆడబిడ్డకు ఆడపడుచు కానుకగా చీర, గాజులు, పసుపు, కుంకుమ 20,116 రూపాయలు అమ్మాయికి ఇచ్చారు. అనంతరం మండలం అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు ఎల్లవేళలా సహాయపాడుతామని,కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని ,ఎమ్మెల్యే వినోద్ కూడా పేద ప్రజలకు అన్ని రకాలుగా సహాయ పడుతారని తెలిపారు. కార్యక్రమంలో తమ వంతు సహాయం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు, మైదాం రమేష్, దుగుట భార్గవ్, మేరుగు శ్రీను, పులుగం వెంకటేష్,ధారవేని రాజయ్య, రేషవేణి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఫెన్షన్ నిధి నిసింగరేణియాజమాన్యం రూ,,140 కోట్లు పెంచడానికి పార్ల మెంట్ లో గళం విప్పి కృషి చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటం (ఫ్లెక్సీ)కి బెల్లంపల్లి పట్టణంలో గల అంబేద్కర్ చౌరస్తాలో శనివారం సాయంత్రం పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సింగరేణి రిటైర్డ్ కార్మికులు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కార్మికులు సబ్బని రాజనర్సు, హనుమాన్ల శ్రీనివాస్, మాదరబోయిన మల్లేష్, అమ్మ రాజేశం, జాడి శేఖర్, బోళ్ల శేఖర్, మాదాసి గోపాల్, మార్త శంకర్, గూడెపు కిష్టయ్య,కాంగ్రెస్ నాయకులు ఎలిగేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పళ్ళు కూరగాయలతో ఆరోగ్యం

### - హెల్త్ సూపర్ వైజర్ జ్యోతి

**జైపూర్ ,ఏప్రిల్ 19,సూర్య మేజర్ న్యూస్ :**

జైపూర్ మండలంలోని రామారావు పేట లో ఏప్రిల్ మాసంలో నిర్వహించే పోషణ పక్షం ఉత్సవాలలో భాగంగా తాజా పండు కూరగాయల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెల్త్ సూపర్వైజర్ జ్యోతి హాజరై నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాజా పండ్లు కూరగాయలతో చిన్న పిల్లలనుండి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అందరికీ ఆకుకూరల వల్ల అనేక పోషకాలతో కూడిన బలమైన ఆహారం అందుతుందని తెలియజేశారు.. మహిళలు తమ ఇండ్లలో వివిధ రకాలైన స్నాక్స్ ను తయారు చేసుకొని వచ్చి వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తూ చిన్న పిల్లలకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తదితరులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎస్ విజయ జ్యోతి అంజలి సరిత ఆశ కార్యకర్తలు సునీత లక్ష్మీ శైలజ గ్రామ మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మాల గురజాల గ్రామంలో పర్యటించిన నిమ్స్ వైద్య బృందం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 19, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలంలో తాళ్ల గురజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాల గురజాల గ్రామాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశానుసారము రాష్ట్రంలోని నిమ్స్ వైద్య బృందము సందర్శించడం జరిగినది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా మాల గురజాల గ్రామంలో డాక్టర్ హరీష్ రాజ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , నిమ్స్ నుండి వచ్చిన నెఫ్రాలజీ వైద్యానికి సంబంధించిన డాక్టర్ చరణ్ రాజ్, అసిస్టెంట్ సూపర్డెంట్ డాక్టర్ విజయ్ చందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్, గణేష్, డాక్టర్ శంకర్ పార్టీ వైద్యులు గ్రామంలో సందర్శించడం జరిగినది. గ్రామంలో ఏలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని నిమ్స్ వైద్యులు తెలియజేసినారు. 153 మందికి ప్రతి ఇంటి ఇంటికి తిరిగి వారి వివరములను సేకరించడం జరిగినది. అదేవిధంగా వారు తీసుకుంటున్న ఆహార పదార్థాలు త్రాగే నీరు ఇతర వివరములు సేకరించడం జరిగినది. ఈరోజు వైద్య శిబిరంలో 153 మందికి పరీక్షలు చేసి అవసరమున్నవారికి మందులు ఇవ్వడం జరిగినది. గ్రామంలో అంత తీవ్రతగా కిడ్నీకి సంబంధించిన సమస్యలు లేవని, ఇవి రకరకాలుగా రావడం జరుగుతుందని తెలియజేసినారు. సమస్య ఎక్కువ ఉన్నవారికి రిపోర్టులు వచ్చిన తర్వాత నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు అందించడం, అవగాహన కల్పించడం చేస్తామని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో 153 మంది రక్త నమూనాలను సేకరించి టీ హబ్కు పంపించడం జరిగినది. అదేవిధంగా త్రాగే నీరు ఆరు స్థలాలలో సేకరించి వరంగల్ రేబరేటరీకి పంపించడం జరిగినది. మాల గురుజాల గ్రామంలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా కిడ్నీకి సంబంధించిన తీవ్రత లేదని భయపడే అవసరం లేదని వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రభుత్వం ద్వారా అన్ని చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఏంజెల్లి వైద్యాధికారి, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశ ఆరోగ్య కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, సుమన్ ఎపిడి లిస్ట్ వెంకట సాయి, బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి మరియు కేటాయించిన టీమ్ మెంబర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగినది. నిమ్స్ నుండి వచ్చిన వైద్య బృందం జిల్లా కలెక్టర్ కు సమాచారాన్ని అందించడం జరిగినది. ఈ గ్రామంలో వారానికి ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం, రిపోర్టులు వచ్చిన తర్వాత మిగతా చర్యలు చేపట్టడం, తీవ్రతగా ఉన్నవారికి నిమ్స్ పంపించడానికి సౌకర్యాలు కలిగించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు తెలియజేశారు.

